జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 27-12-2025 పేజీలు : 7

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 26:

రాష్ట్రంలో యాసంగి సాగు పనులు ఊపందుకున్నాయి. వరి నాట్లు, పొలాల సిద్ధం వంటి పనులతో రైతులు బిజీగా ఉన్నారు. అయితే సాగుకు కీలకమైన రైతు భరోసా పెట్టుబడి సాయం మాత్రం ఇప్పటివరకు అందకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. గతంలో సకాలంలో విడుదలైన ఈ నిధులు, ఈసారి నిబంధనల మార్పులు, సర్వేల పేరుతో జాప్యం అవుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రకటనతో పరిస్థితి మరింత స్పష్టత కోల్పోయింది. సాగు భూములను శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా గుర్తించిన అనంతరమే రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని పేర్కొనడం రైతుల్లో అనుమానాలకు తావిచ్చింది. ఇప్పటికే పట్టాదార్ పాస్‌బుక్స్, భూ రికార్డులు ఉన్నప్పటికీ మరోసారి సర్వే అవసరమా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

మిగతా 2లో...



## రైతుభరోసా కోసం అన్నదాత

# ఎదురుచూపు

- ముమ్మరంగా యాసంగి సాగు - పెట్టుబడి సాయం జాప్యం - శాటిలైట్ మ్యాపింగ్‌తో నిధుల విడుదలపై అనిశ్చితి - ప్రభుత్వ నిర్ణయంపై రైతుల్లో ఆందోళన



## రైతు పంటలకు లాభసాటి

# ధర చెల్లించాలి

### కిసాన్ జాగరణ్ అధ్యక్షులు సుగుణాకర్ రావు

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి ):రైతు పంటలకు లాభసాటి ధర రాని కారణంగా చాలామంది రైతులు వ్యవసాయాన్ని వదిలి ఇతర వృత్తులు జీవనో పాధి కొరకు తరుముతున్నారు. మన దేశంలో ఇప్పటికీ వ్యవసాయం ఆధారంగా దాదాపు 70 శాతం మంది ప్రజలు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని 50% పైగా జనాభా కి ప్రత్యేక ఉపాధి కల్పిస్తున్నారని ఇలాంటి ప్రాముఖ్యత గల రంగాన్ని విస్మరించడం దురదృష్టకరమని వివరించారు దేశంలోనే 70 శాతం మంది ప్రజల ఆర్థిక పరిస్థితి జీవన ప్రమాణాలు పెరిగిందే వికసిత్ భారత్ సాధ్యం కాదని తెలిపారు.

మిగతా 5లో...



5 లో..

## బాధ్యులు ఎవరైనా సరే

# కఠిన చర్యలు తప్పవు

- చెక్‌డ్యాం నాణ్యతపై ఎంక్వైరీ
- మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో మంథనిలో వందల కోట్ల అభివృద్ధి
- అసభ్య వ్యాఖ్యలను ప్రజలు ఇప్పటికే ఓటుతో తిరస్కరించారు

# భరోసాకోసం అన్నదాత ఎదురుచూపు

**ముమ్మరంగా యాసంగి సాగు**

**పెట్టుబడి సాయం జాప్యం**

**శాటిలైట్ మ్యాపింగ్‌తో నిధుల విడుదలపై అనిశ్చితి**

**ప్రభుత్వ నిర్ణయంపై రైతుల్లో ఆందోళన**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 26:** రాష్ట్రంలో యాసంగి సాగు పనులు ఊపందుకున్నాయి. వరి నాట్లు, పొలాల సిద్ధం వంటి పనులతో రైతులు బిజీగా ఉన్నారు. అయితే సాగుకు కీలకమైన రైతు భరోసా పెట్టుబడి సాయం మాత్రం ఇప్పటివరకు అందకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. గతంలో సకాలంలో విడుదలైన ఈ నిధులు, ఈసారి నిబంధనల మార్పులు, సర్వేల పేరుతో జాప్యం అవుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**శాటిలైట్ మ్యాపింగ్ తర్వాతే నిధులా?**

ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రకటనతో పరిస్థితి మరింత స్పష్టత కోల్పోయింది. సాగు భూములను శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా గుర్తించిన అనంతరమే రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని పేర్కొనడం రైతుల్లో అనుమానాలకు తావిచ్చింది. ఇప్పటికే పట్టాదార్ పాస్‌బుక్, భూరికార్డులు ఉన్నప్పటికీ మరోసారి సర్వే అవసరమా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**సీజన్ మధ్యలో సాయం ప్రయోజనమా?**

సాధారణంగా యాసంగి సీజన్‌లో వరి నాట్లు జనవరి చివరి వరకు కొనసాగుతాయి. శాటిలైట్ సర్వే పూర్తయ్యేసరికి ఫిబ్రవరి లేదా మార్చి నెలలు పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అప్పుడు సాగు పనులు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకుంటాయి. పంట చేతికి వచ్చే సమయంలో పెట్టుబడి సాయం అందితే దానివల్ల రైతులకు ఉపయోగం ఏముంటుందన్న సందేహాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

**హామీలు... అమలులో మార్పులు**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎకరాకు ఏడాదికి రూ. 15 వేల చొప్పున (రెండు పంటలకు కలిపి) రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చింది. అయితే వానాకాలం సీజన్‌లో కేవలం 3 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు మాత్రమే, అది కూడా పాత విధానంలో ఎకరాకు రూ. 6 వేల చొప్పున నిధులు అందించారు. 3 ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులకు వానాకాలం సాయం ఇప్పటికీ అందలేదు.

**అప్పుల బాట పట్టాల్సిన పరిస్థితి**

రైతు భరోసా ఆలస్యమవడంతో విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చుల కోసం రైతులు అప్పులు చేయాల్సి వస్తోంది. ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని రైతులు వాపోతున్నారు. పెట్టుబడి సాయం లేకపోవడం వల్ల సాగు వ్యయం పెరిగి, చివరకు నష్టాలు తప్పవన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

జిల్లా వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. సాంకేతిక కారణాలు చూపుతూ జాప్యం చేయకుండా, వెంటనే నిధులు విడుదల చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. యాసంగి సాగు సజావుగా సాగాలంటే ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నదాతలు అభిప్రాయపడుతున్నారు.

# వార్డ్ మెంబర్ రాజేశ్వరికి కాంగ్రెస్ నేతల సన్మానం

**జనరల్ సీట్లో మహిళ గెలుపు ప్రజా విశ్వాసానికి నిదర్శనం**

**బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు తొట్ల తిరుపతి యాదవ్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), డిసెంబర్ 26:** జిల్లాలోని కన్నాల గ్రామపంచాయతీలో కాసర్ల రాజేశ్వరి 1వ వార్డ్ మెంబర్‌గా ఎన్నికైన సందర్భంగా ఆమెను బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనరల్ సీట్లో మహిళ అభ్యర్థి గెలుపు ప్రజాస్వామ్యంలో కీలక పరిణామమని అన్నారు. రాజకీయాల్లో మంచితనం, సేవా తత్వం ఉంటే ప్రజలు తప్పకుండా గుర్తించి ఆదరిస్తారని రాజేశ్వరి విజయం ద్వారా రుజువైందని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా ఆమె నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.6 వేల ఆర్థిక సహాయం




**రామగిరి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మొగిలి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన క్లబ్ సభ్యులు బాధిత కుటుంబానికి రూ. 6,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు సాగుతుందని, సమాజంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సహాయ కార్యక్రమంలో క్లబ్ కో–ఆర్డినేటర్ మెల్మురి శ్రీనివాస్, సభ్యులు అసం తిరుపతి, గొట్టిముక్కల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

## గొల్లపల్లి సర్పంచ్‌కి జిల్లా సైన్స్ అధికారి ఘన సన్మానం

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 26( ప్రజాజ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్ల పెల్లి గ్రామ సర్పంచి కొండ రమేష్ గౌడ్ నూతనంగా ఎన్నికైనందుకు అభినందించిన రాజన్న సిరిసిల్ల జిల్లా సైన్స్ అధికారి పాముల దేవా గౌడ్ ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమం కాంట్రాక్టర్ రామచంద్రం వీరయ్య గౌడ్ సిరిసిల్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## మండల గౌడ సంక్షేమ సంఘం నూతన "సర్పంచ్లకు వార్డు సభ్యులకు" ఘన సన్మానం

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)**




ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచులకు ,ఉపసర్పంచ్ లకు వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు వార్డు సభ్యులను మండల గౌడ సంఘం అధ్యక్షుడు సభ్యులు వారికి గొల్లపల్లి సర్పంచి కొండ రమేష్ గౌడ్ కు బండ లింగంపల్లి సర్పంచ్ బాలరాజు నరసాగౌడ్ సింగారం ఉపసర్పంచి గన్నగోని ధర్మ గౌడ్ గొల్లపల్లి వార్డు సభ్యుడు పరుశరాములు గౌడ్ ఎల్లారెడ్డిపేట వార్డు సభ్యులు సింగారం, దుమాల ,పదిరా, నారాయణపూర్ ,తిమ్మాపూర్ ,బండలింగంపల్లి చెందిన వార్డ్ మెంబర్లకు సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం సభ్యులు కొండ అంజా గౌడ్ సుధాకర్ గౌడ్ , నారా గౌడ్, పొన్నం బాలకృష్ణ గౌడ్, మహేష్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, బుచ్చ గారి రాజు గౌడ్, పరుశరాగం గౌడ్, ధర్మ గౌడ్,కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్ల గ్రామ ఆలయ కమిటీ చైర్మన్‌గా రేండ్ల కుమారస్వామి

**రామగిరి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామ ఆలయ కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికల్లో ఆలయ కమిటీ చైర్మన్‌గా రేండ్ల కుమారస్వామి (వెంకటయ్య కుమారుడు) ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఓడితేల శ్రీనివాస్, బర్ల సత్తయ్యలను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రేండ్ల వెంకటనారాయణ, కోశాధికారిగా కొట్టే వేణు బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా పలువురు ఎంపిక కాగా, సలహాదారులుగా బొల్లవరం భాస్కరరావు, గౌరవ అధ్యక్షులుగా బూస కనకయ్యను నియమించుకున్నారు.

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ టౌన్,డిసెంబర్ 26( ప్రజాజ్యోతి)**



ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి ప్రజా జీవితంలో సౌమ్యుడిగా అందరికి అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళ జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య,అనంపల్లి వాసు, శభానా మహమ్మద్,శ్రీధర్ రెడ్డి,తోట అంజయ్య,ముల్కల కవిత,అట్టెపు వేణు,అష్రఫ్,మహమ్మద్ భారీ,బషీర్, మసూద్,మాసూమ్ ఖాన్, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజంపై 'మోడీ' గొడ్డలిపెట్టులేబర్ కోడ్‌లతో పత్రికా స్వేచ్ఛకు మంగళం

### కేంద్ర ప్రభుత్వ విధానాలపై సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా, మార్షల్ దుర్గం నగేష్ ధ్వజం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి),డిసెంబర్ 26:** కేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్‌లు దేశంలో స్వతంత్ర జర్నలిజం మీద తీవ్రమైన దెబ్బతీశాయని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇప్పటికే సంక్షోభంలో ఉన్న మీడియా రంగం, ఈ కొత్త చట్టాలతో మరింత ఆగాధంలోకి నెట్టబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల భద్రతకు అడ్డుగా ఉండే వేతన బోర్డులు, వర్కింగ్ జర్నలిస్టు చట్టాలు రద్దు చేయడం కేవలం వేతన సమస్య కాదు, పత్రికా స్వేచ్ఛకు గట్టి ముప్పు అని నగేష్ పేర్కొన్నారు. గతంలో వేతన బోర్డులు జర్నలిస్టులు, నాన్-జర్నలిస్టులు తమ సమస్యలపై జాతీయ స్థాయిలో ప్రతిపాదనలు ఉంచే అవకాశం కల్పించేవని, పత్రికల ఆదాయం, సర్క్యులేషన్ ఆధారంగా వేతనాలను నిర్ణయించే వ్యవస్థ ఉండేదని ఆయన గుర్తు చేశారు."మోడీ ప్రభుత్వం ఈ భద్రతను పూర్తిగా తొలగించి, జర్నలిస్టులను యాజమాన్యాల దయాదాక్షిణ్యాలకు అప్పగించింది. 1955 వర్కింగ్ జర్నలిస్టు చట్టాన్ని నీరుగార్చి వారిని సాధారణ 'వర్కర్' కేటగిరీలోకి మార్చడం దారుణం. ఇది కేవలం వేతనాల సమస్య మాత్రమే కాదు, పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి." అని నగేష్ వ్యాఖ్యానించారు.పత్రికా యాజమాన్యాలు ఫేక్ కంపెనీలను సృష్టించి సిబ్బందిని మోసం చేస్తున్నా, కొత్త కోడ్‌లతో ప్రభుత్వం యాజమాన్యాలకు పూర్తి హక్కులు ఇచ్చిందని నగేష్ విమర్శించారు. ఎడిటర్లను కూడా సామాన్య కార్మికుల మాదిరి ఒక నెల నోటీసుతో తొలగించే అవకాశం కల్పించడం, 300 మందికి తక్కువ సిబ్బందిని రక్షణ లేకుండా చేయడం, గ్రాట్యుటీ నిబంధనలను కఠినతరం చేయడం %-% ఇవన్నీ జర్నలిస్టులను బలిపశువులుగా మారుస్తున్నాయని ఆయన అన్నారు.2014%-%2019 మధ్య మీడియా కార్పొరేటీకరణ వేగంగా జరిగి, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే సీనియర్ జర్నలిస్టులపై హత్యలు దాడులు జరుగుతున్నాయని అన్నారు, స్వతంత్ర జర్నలిస్టులు భౌతిక దాడుల నుంచి కూడా రక్షణ లేకుండా పోయారని నగేష్ తెలిపారు.అంతేకాక, జర్నలిస్టులు ప్రజలకు సమాచారం అందించే స్వేచ్ఛా వాహకులు అని, వారిని బలహీనపరచడం అంటే ప్రజల హక్కులపై నేరుగా దాడి చేయడమేనని డా. దుర్గం నగేష్ హెచ్చరించారు.

# మీర్జంపేట్. సమ్మక్క సారమ్మల జాతర 10 లక్షలకు వేలం

### ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోచాల సదానందం



**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ సమ్మక్క సారలమ్మ జాతర శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన గ్రామసభలో 10 లక్షలకు వేలం వేసినట్లు ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోచాల సదానందం తెలిపారు. భక్తులకు సౌకర్యార్థం రోడ్డు నీటి వసతి అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజాస్వామిక తెలంగాణకై సమరశంఖం

### -28, 29 తేదీల్లో టీపీఎఫ్ నాలుగో రాష్ట్ర మహాసభలు-పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కరపత్రాల ఆవిష్కరణ

### -హాజరుకానున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 26:** ప్రజాస్వామిక తెలంగాణ లక్ష్య సాధన కోసం, అణచివేతకు గురవుతున్న ప్రజల గొంతుకగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) నాలుగో రాష్ట్ర మహాసభలకు సిద్ధమైంది. ఈ నెల 28, 29 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ పెద్దపల్లి జిల్లాలోని కాచపూర్‌లో గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ.. 2010లో ఆవిర్భవించిన తెలంగాణ ప్రజా ఫ్రంట్, రాష్ట్రంలో అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిందని గుర్తు చేశారు. భూ పంపిణీ, పోడు భూముల సమస్యలు, ఉచిత విద్య, వైద్యం కోసం పోరాడటంతో పాటు, వనరుల విధ్వంసానికి కారణమవుతున్న ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా గళమెత్తిన చరిత్ర ఈ సంస్థకు ఉందన్నారు. భువనగిరి, సూర్యాపేట, వరంగల్ డిక్లరేషన్ల ద్వారా సమాజంలో మేధోపరమైన కదలికను తీసుకువచ్చామని వివరించారు. బెల్లి లలిత నుంచి ప్రొఫెసర్ సాయిబాబా వరకు ఎందరో అమరుల త్యాగాలతో ఉద్యమం సజీవంగా ఉందన్నారు.హైదరాబాద్‌లో జరగనున్న ఈ మహాసభలకు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రముఖ మేధావులు ప్రొఫెసర్ హరగోపాల్,




ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ ఖాసీం, పాశం యాదగిరి తదితరులు ముఖ్య వక్తలుగా హాజరవుతారని తెలిపారు. ఈ సభల ద్వారా ప్రజాస్వామ్య తెలంగాణ ఆకాంక్షలను మరోసారి చాటిచెప్పనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోరాట ప్రయాణంలో మేధావులు, రైతులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆర్థికంగా, హార్దికంగా అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ జిల్లా కార్యదర్శి పులిపాక రవీందర్, ఉపాధ్యక్షులు గాండ్ల మల్లేశం, రైతు సంఘం రాష్ట్ర నేతలు ముడిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న, విరసం నేత బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం నాయకులు నారా వినోద్, రెడ్డిరాజుల సంపత్, జిల్లా కమిటీ సభ్యులు రాజు, సుధాకర్, శంకర్, రాజగోపాల్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు రామకృష్ణ సేవ సమితి సాయం



**చొప్పదండి, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు దహన సంస్కారాల ఆర్థిక సాయం కార్యక్రమం చాలా కాలంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చొప్పదండికి చెందిన వేముల వెంకటరాజం (70) శుక్రవారం మరణించగా అంత్యక్రియలకు రు.5,000 ఆర్థిక సాయాన్ని సేవా సమితి సభ్యుడు ఆడెపు రమేష్ అందించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కొక్కుల కనకయ్య, మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో అయ్యప్ప పడిపూజ



**చొప్పదండి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** సాయిబాబా మందిరంలో గుర్రం వంశీధర్ రెడి-గీతా, దీపుధర్ రెడ్డి-సునీత దంపతులు శుక్రవారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గురుస్వామి గొల్లపెల్లి శ్రవణ్ కుమార్, ఆలయ పూజారి శ్యాంకుమార్ పడిపూజను నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు నీరజ భూమ్ రెడ్డి, విజయలక్ష్మి సాంబయ్య గురుస్వామి ని సన్మానించారు. ఆలయ ట్రస్టు కమిటి సభ్యుల దంపతులు దండె లింగన్న- లావణ్య, దూస రాము-లావణ్య, కటకం మహేష్-రమాదేవి, దూస లక్ష్మి నర్సయ్య-శారధ, కొత్తపెల్లి లక్ష్మణ్-విజయలక్ష్మి, కొల్లూరి ఆనందం, తాటిపెల్లి అంజయ్య, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, మంచికట్ల విఠల్, నలుమాచు రామక్రిష్ణ, గుర్రం రవిందర్ రెడ్డి, తొడుపునూరి లక్ష్మయ్య, బ్రాహ్మణపెల్లి నాగరాజు, తాటికొండ మారుతీ, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళాకారుని కుటుంబానికి ఆర్థిక సాయం

**చొప్పదండి, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన చిందు కళాకారుడు గజ్జెల నగదరయ్య అనారోగ్యంతో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గాజంగి రాములు, కట్టేకోల శ్రీనివాస్, గుర్రం వేణు, చీకటి స్వామి గౌడ్, గజ్జెల లక్ష్మినరసయ్య, గజ్జెల మురళి, గజ్జెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నామాపూర్ మీదుగా సిరిసిల్ల

### -ముస్తాబాద్ బస్సుల రాకపోకలకు త్వరలో అనుమతి

### - ప్రజలకు ఊరట

**ముస్తాబాద్, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి):** సిరిసిల్ల నుంచి ముస్తాబాద్‌కు వచ్చే బస్సు, అలాగే ముస్తాబాద్ నుంచి సిరిసిల్లకు వెళ్లే బస్సులు గత కొద్ది రోజులుగా నామాపూర్ గ్రామం మీదుగా వెళ్లకపోవడంతో సిరిసిల్ల వెళ్లే ప్రయాణికులు, రోజువారి కూలీలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ మదాసు అనిల్ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కేకే మహేందర్ రెడ్డి వెంటనే ఫోన్ ద్వారా సిరిసిల్ల డిపో మేనేజర్‌ను సంప్రదించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.దీంతో గంట వ్యవధిలోపే సిరిసిల్ల బస్ డిపో మేనేజర్ నామాపూర్ గ్రామాన్ని సందర్శించి రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. కొత్త సంవత్సరం లోపు సిరిసిల్లకు వెళ్లే బస్సులను నామాపూర్ బస్టాండ్ మీదుగా నడపడానికి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నామాపూర్ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో గ్రామ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు మరియు కార్మికులకు త్వరలోనే ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుందని తెలియచేసారు.



# అత్తమ్మ సర్పంచ్ గా గెలుపు

## సమ్మక్కకు మొక్కు చెల్లించిన అల్లుడు అభిలాష్

ధర్మారం,డిసెంబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్): బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు పల్లె అభిలాష్ గౌడ్ తన అత్తమ్మ మూల మంగ సర్పంచ్ గా గెలుపొందడంతో శుక్రవారం రోజున దేవుళ్లకు మొక్కులు చెల్లించుకున్నారు.ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామ సర్పంచ్ గా మూల మంగ మల్లేశం గెలవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు పల్లె అభిలాష్ గౌడ్ మేడారం సమ్మక్క సారక్కకు మొక్కుకున్నారు.మూల మంగ మల్లేశం గౌడ్ రామయ్యపల్లి సర్పంచ్ గా గెలిచిన సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు పల్లె అభిలాష్ కుటుంబ సభ్యులతో వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూల మంగ మల్లేశం,రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు పాకాల రాజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్క బాలయ్య కుటుంబ సభ్యులు ఉన్నారు.



# ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా కల్పించినందుకుకేటీఆర్చిత్రపటానికిపాలాభిషేకం

కోనరావుపేట:డిసెంబర్.26(ప్రజా జ్యోతి):ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా సదుపాయం కల్పించినందుకు కృతజ్ఞతగా కోనరావుపేట మండలం నిమ్మపెల్లి గ్రామంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చారు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమం అనంతరం "కేటీఆర్ జిందాబాద్", "బి ఆర్ఎస్ జిందాబాద్" అంటూ నినాదాలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా అమలు చేయడం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కలిగిందన్నారు. ప్రమాదాల సమయంలో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు తీసుకున్న ఈ నిర్ణయం తమకు వరంగా మారిందని పేర్కొన్నారు. కార్మిక వర్గానికి అండగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య బొల్లి రామ్మోహన్ మాజీ సర్పంచ్ కె శ్రీనివాస్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంగల తిరుపతి గౌడ్ రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు గోగు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద



# కాంగ్రెస్ పార్టీలో చేరిన తుర్కపల్లి సర్పంచ్, వార్డు సభ్యులు

## కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా చేరికలు

ముస్తాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి ):రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో, మండలంలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రోడ్డ భాగ్యతో పాటు పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి వారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆత్మీయంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలు అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పాలనను గుర్తించే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, మహిళా మండల అధ్యక్షురాలు వనిత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చల్మెడ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన రుద్రవరం ఉప సర్పంచ్

వేములవాడ డిసెంబర్, 26: ప్రజాజ్యోతి. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంగ్రామం కు చెందిన కీలకనేతలు శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీనివీడి భారత రాష్ట్ర సమితి లో చేరారు. రుద్రవరంగ్రామ ఉప సర్పంచ్ బెజగం. మహేష్,10వ వార్డ్ సభ్యుడు బాణాల. రాజు తమ అనుచరులతోకలిసి బి ఆర్ ఎస్ పార్టీ తీర్థం పుచుకొన్నారు. బి ఆర్ ఎస్ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ. లక్ష్మీనర్సింహారావు గులాబీ కండువాలు కప్పివారిని సాధారము ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బెజగం. మహేష్ మాట్లాడుచు రానున్న రోజులలో బి ఆర్ ఎస్ అధికారం లోకి వస్తుంది అని, రాష్ట్ర అభివృద్ధి కేవలం కే సి ఆర్ నాయకత్వం తోనే సాధ్యం అని దీమావ్యక్తంచేశారు. వేములవాడనియోజకవర్గం అభివృద్ధివలిమెడ.లక్ష్మీనర్సింహారావుతోనేజరుగుతుందిఅనినమ్మక ంతోనే నమ్మి మేము బిఆర్ ఎస్ లోకి వచ్చాము అనిచెప్పారు.ఈ



కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ జడ్పీటీసీ మ్యాకల. రవి,వార్డ్ సభ్యులు అలిపిరి. సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు హరికృష్ణ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కట్ట. తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

# తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం

**-డిసెంబర్ 31 డీజేలకు అనుమతి లేదు-పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి హెచ్చరిక**

**-పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎస్సై ప్రవీణ్ కుమార్-ధర్మారం పోలీస్ స్టేషన్ ను సందర్శించి,రికార్డుల పరిశీలన**



ధర్మారం, డిసెంబర్ 26(ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం పోలీస్ స్టేషన్ ను సిఐ ప్రవీణ్ కుమార్ తో కలిసి పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి శుక్రవారం రోజున తనిఖీ చేశారు.వార్షిక తనిఖీలో భాగంగా ధర్మారం పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన డిసిపి రాంరెడ్డి కి ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో డీసీపీకి స్థానిక పోలీస్ సిబ్బంది గౌరవ వందనం చేశారు.పోలీస్ స్టేషన్ లో మొక్కను నాటారు.ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నేర పరిశోధన లో గల వివరాలను పరిశీలించి, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ వారి ఫిర్యాదులను తొందరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... డిసెంబర్ 31 తేదీన ప్రజలు పండగ వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రజలకు డిసిపి తెలియజేశారు.ఎవరు కూడా నిబంధనలు అతిక్రమించరాదని, మద్యం ప్రియులు మద్యం తాగి వాహనాలు నడపవద్దని కోరారు. డిసెంబర్ 31 రాత్రి డ్రంకన్ డ్రైవ్ టెస్టులు ఉంటాయని తెలిపారు.డీజే లకు అనుమతి లేదన్నారు.యువత మత్తు పదార్థాలకు, బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు.యువత నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. డిసిపి వెంట సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి అటవీ ప్రాంతంలో చిరుత కలకలం

**ఒంటరిగా వెళ్లవద్దని అధికారుల హెచ్చరిక**

**చిరుత సంచారం వాస్తవమే: అప్రమత్తంగా ఉండాలని గొర్రెల కాపరులకు ఫారెస్ట్ ఆఫీసర్ సూచన**

కోనరావుపేట: డిసెంబర్.26(ప్రజా జ్యోతి) : కొనరావుపేట మండలం గొల్లపల్లి (వట్టిమల్ల)పరిసరాల అటవీ ప్రాంతానికి దగ్గరలోని గ్రామ శివారులో గురువారం రాత్రి స్థానిక గొర్ల కాపరులకు ఒక్కసారిగా చిరుతపులి కనిపించడంతో భయంతో పరిగెత్తి గ్రామస్థులకు తెలుపగా గ్రామంలో చిరుతపులి సంచరిస్తుంది అనే విషయం హాట్ టాపిక్గా మారింది.విషయం తెలుసుకున్న అటవీ అధికారులు శుక్రవారం తెల్లవారుజామున గొల్లపల్లి (వట్టిమల్ల )గ్రామ శివారులో పరిశీలించగా చిరుత పులి అడుగు జాడలను గుర్తించామని సెక్షన్ ఆఫీసర్ అన్వర్ తెలిపారు.కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ.. గత కొంత కాలంగా చిరుత ఈ అటవీ ప్రాంతంలో సంచరిస్తుంది వాస్తవమేనని కానీ ఇప్పటి వరకు ఎవరికి హాని కలిగించలేదని,



అలా అని గ్రామస్తులు కూడా ఒంటరిగా అటవీ ప్రాంతానికి వెళ్లకూడదు అని తెలిపారు. వన్య ప్రాణుల వలన జీవరాశులకు గాని, పంటలకు గానీ నష్టం వాటిల్లితే మాకు సమాచారం అందిస్తే మేం క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం అందేలా చేస్తామని తెలిపారు.

# వింత వ్యాధితో వీధుల్లో కుక్కల విహారం

చొప్పదండి,డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణం లోని పలు ప్రాంతాల్లో వింత వ్యాధితో బాధపడుతున్న వీధి కుక్కలు స్వేచ్ఛగా తిరగడం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. ముఖ్యంగా కొన్ని కుక్కలు తీవ్రమైన చర్మ వ్యాధులు, గాయాలతో ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్లపై బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. వ్యాధిగ్రస్త కుక్కల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి వెటర్నరీ విభాగంతో



సమన్వయం చేసుకొని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వ్యాధిగ్రస్త కుక్కలను గుర్తించి పట్టుకొని చికిత్స అందించడంతో పాటు, వ్యాధి మరింత వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ఆరోగ్య భద్రతతో పాటు మూగజీవుల సంరక్షణ కూడా మున్సిపాలిటీ బాధ్యతేనని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు, కురుమ యువజన సంఘం అధ్యక్షుడు జిట్ట కుమార్ విజ్ఞప్తి చేశారు.

# హిమ్మత్‌నగర్‌లో దశదిన కర్మకు హాజరై కుటుంబానికి ధైర్యం చెప్పిన గెల్లు శ్రీనివాస్ యాదవ్



వీణవంక, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి): హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు మోర్తల రఘువరన్ అమ్మమ్మ బొరగాయ మధునమ్మ ఇటీవల పరమపదించగా, శుక్రవారం నిర్వహించిన వారి దశదిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధునమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మధునమ్మకు నివాళులు అర్పించారు.

## జీవో నెం 252 తక్షణమే సవరించాలిజర్నలిస్టుల మధ్య వ్యత్యాసాలను చూపే జీవో నెం 252 తక్షణమే వెనక్కితీసుకోవాలి

**వేములవాడ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు తొగరి కరుణాకర్**



వేములవాడ, డిసెంబర్ 26:ప్రజ జ్యోతి. జర్నలిస్టుల అక్రిడిటేషన్ పాలసీలో అందరికీ ఒకే రకమైన కార్డులు ఇచ్చే పాత పద్ధతిని కొనసాగించాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 252 తక్షణమే ఉపసంహరించుకోవాలని వేములవాడ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు తొగరి కరుణాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఫీల్డ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులు అందరికీ గుర్తింపు, గౌరవం, సంక్షేమం, అభ్యున్నతి దక్కాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో రూపొందించిన పాలసీని కొనసాగించాలన్నారు. డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్ విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో తలెత్తుతున్న సవాళ్లను పరిష్కరించే దిశగా గత పాలసీకి సరికొత్త మెరుగులు దిద్దాల్సిందిపోయి, ప్రభుత్వమే కొత్త సమస్యలు, వైరుధ్యాలను సృష్టించడం బాధ్యతారాహిత్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక జర్నలిజంలో జర్నలిస్టు వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయన్నారు. డెస్క్ జర్నలిస్టులు కూడా వృత్తిపరంగా ఫీల్డ్ కి వెళ్లి పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో డెస్క్ జర్నలిస్టులు-రిపోర్టర్లు అనే భేదం తుడిచిపెట్టుకుపోయిందన్నారు. అయితే.. జర్నలిస్టులకు వేజ్ బోర్డులు లేవు. కార్మిక చట్టాలు అమలు కావడం లేదు. ముఖ్యంగా డెస్క్ లో పనిచేసే జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. నెల తిరిగి సరికి జీతాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను పక్కనపెట్టి ప్రభుత్వాలు యాజమాన్యాలకు కొమ్ము కాస్తున్నాయన్నారు. ఒకవైపు వృత్తిపరంగా అనేక సమస్యలు, సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంటున్న జర్నలిస్టుల మధ్య అక్రిడిటేషన్ పేరుతో విభజన తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన చర్య. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు.

# బాధ్యులు ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవు


- చెక్‌డ్యాం నాణ్యతపై ఎంక్వైరీ- మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో మంథనిలో వందల కోట్ల అభివృద్ధి
- అసభ్య వ్యాఖ్యలను ప్రజలు ఇప్పటికే ఓటుతో తిరస్కరించారు- రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి
- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



రామగిరి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) : చెక్‌డ్యాం నిర్మాణంలో నాణ్యత లోపాలు తేలితే బాధ్యులు ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ స్పష్టం చేశారు. సెంటినరీ కాలనీ టౌన్‌లోని శ్రీపాద ఐఎన్టీయూసీ భవనంలోరామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ బాటలో వేగంగా ముందుకు సాగుతుంటే, మాజీ శాసనసభ్యుడు ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. "అభివృద్ధి ఏమీ జరగలేదని మాట్లాడటం కళ్లుండి కబోధిలా మాట్లాడటమే" అని, మంథని నియోజకవర్గంలో గోదావరి, మానేరు నదులపై బ్రిడ్జీలు, ప్రధాన రహదారులు, ఔటర్ రింగ్ రోడ్ వంటి వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. సోమ్మెనపల్లి వద్ద రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, మంథని%-%గోదావరిఖని రోడ్డులో ఐటీ కంపెనీ, ఇండస్ట్రియల్ కారిడార్, రత్నాపూర్ భూముల సర్వే పూర్తై, దాదాపు 90 శాతం చెల్లింపులు జరగడం, కోకా కోలా కంపెనీతో పాటు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మానేరు చెక్‌డ్యాం అంశంపై స్పందిస్తూ, నిర్మాణంలో లోపాలు ఉన్నాయన్న ఆరోపణలపై ఇప్పటికే పరిశీలనలు జరిగాయని, రాబోయే ఎంక్వైరీ, విజిలెన్స్ విచారణలో వాస్తవాలు బట్టబయలవుతాయని చెప్పారు. స్థానికులు చెబుతున్నట్లు 8%-%10 ఫీట్లు ఇసుక ఉన్న చోట కేవలం 2%-%3 ఫీట్లు ఇసుక తోడి నిర్మాణం జరిగి ఉంటే, అప్పటి ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరిదైనా బాధ్యత తప్పదని హెచ్చరించారు. ఈ విషయంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా నాణ్యత లోపాలపై కఠిన చర్యలు అవసరమని స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంబేద్కర్ పేరు ప్రస్తావిస్తూ అసభ్య పదజాలం వాడటం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని, ఇలాంటి భాషను ప్రజలు సహించరని హెచ్చరించారు. రాజకీయ విమర్శలు హద్దుల్లో ఉండాలని, సూచనలు ఇస్తే ప్రభుత్వం స్వీకరిస్తుందని, కానీ వ్యక్తిగత దూషణలు చేస్తే ప్రజలే తగిన తీర్పు ఇస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్టీయూసీ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పంటలకు లాభసాటి ధర చెల్లించాలి

**కిసాన్ జాగరణ్ అధ్యక్షులు సుగుణాకర్ రావు**





కరీంనగర్ టౌన్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి ):రైతు పంటలకు లాభసాటి ధర రాని కారణంగా చాలామంది రైతులు వ్యవసాయాన్ని వదిలి ఇతర వృత్తులు జీవనో పాది కొరకు తరుముతున్నారు. మన దేశంలో ఇప్పటికీ వ్యవసాయం ఆధారంగా దాదాపు 70 శాతం మంది ప్రజలు తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని 50% పైగా జనాభా కి ప్రత్యేక ఉపాధి కల్పిస్తున్నారని ఇలాంటి ప్రాముఖ్యత గల రంగాన్ని విస్మరించడం దురదృష్టకరమని వివరించారు దేశంలోనే 70 శాతం మంది ప్రజల ఆర్థిక పరిస్థితి జీవన ప్రమాణాలు పెరిగిందే వికసిత్ భారత్ సాధ్యం కాదని తెలిపారు దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతు ఆత్మహత్య చేసుకోవడం చాలా విచారకరమని తెలిపారు ఇలాంటి అనేక సమస్యలకు పరిష్కారం రైతు పంటకు లాభదాటిదారా ఆ పంట రైతుకు దక్కేందుకు దానికి చట్టబద్ధత ఏర్పరచవలసిన అవసరం ఉందని తెలిపారు. కేవలం నినాదాలకు పరిమితం కాకుండా రైతాంగ సమస్యల పరిష్కారం ఆచరణాత్మక ప్రణాళికలు రచించాలని దానికి ప్రధానం రైతు పంటకు లాభ సాటిదారు పొందటమే మార్గమని తెలిపారు.ప్రముఖ రైతు నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధిక క్రిమిసంహారక ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గిపోతుందని మన పంటల్లో వాటి అవశేషాలు మిగిలి అనేక అనారోగ్యాలకు దారితీస్తుందని క్యాన్సరు కిడ్నీ ఫెయిల్యూర్ హార్ట్ ఎటాక్సు హైపర్ టెన్షన్లు లాంటి అనేక జబ్బులకు కారణం అవుతుందని అందుకనే మనం సేంద్రియ ఎరువును వాడవలసిన అవసరం ఉందని తెలిపారు మరొక ప్రముఖ రైతు నాయకులు నరసింహానాయుడు మాట్లాడుతూ రైతులు సంఘటితమై ఉద్యమించింది ప్రభుత్వాలు దిగిరావని మేము నిజామాబాద్ జిల్లాలో సంఘటితంగా పసుపు బోర్డు సాధించుకున్నామని అలాగే రైతుకున్న అనేక సమస్యలకు సంఘటితమై ఉద్యమించటమే ఒకటే మార్గం అని తెలిపారు కె.వికే శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ హార్టికల్చర్ పూలతోటల పెంపకం వల్ల రైతులకు అనేక లాభాలు గ్రహించని మేము అన్ని రకాలుగా సహకారం సిద్ధంగా ఉన్నామని తెలిపారు ప్రముఖ డాక్టర్ బి.ఎన్ రావు మాట్లాడుతూ రైతులు అష్ట కష్టాల్లో ఉన్నారని వారి ఆదుకోవాల్సిన మన బాధ్యత ఉందని తెలిపారు రైతు నాయకులు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి వల్ల లాభాలు గ్రహించమని తెలిపారు అధ్యక్షులు నేలమడుగు శంకరయ్య మాట్లాడుతూ దాము చింతకుంటలో ఎక్కువగానే విజయవంతంగా నడుపుతున్నామని అదే దారిలో మిగతా గ్రామ రైతులు కూడా సంఘటితం కావాలని తెలిపారు కార్యక్రమంలో ఎఫ్ఈఓ అధ్యక్షులు పలువురు రైతు నాయకులు పాల్గొని రైతునుద్దేశించి అనేక సలహాలు సూచనలు ఇచ్చారు.ఈరోజు కిసాన్ గ్రామీణ మేల రైతు సాధికారకతకై రైతు పంటలకు లాభ సాటి ధర ఆ ధర రైతు పొందుటకై చట్టబద్ధత అలాగే రైతు పంట నష్టపోతే ఆ పరిణామంలో పరిహారం అలాగే ప్రతి గ్రామంలో కూడా ఒక ఎఫ్ఈఓ ఏర్పాటు చేసి రైతులను సంగతి తపరచడం మరియు వృద్ధాప్య రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ చెల్లించడం లాంటి తీర్మానాలను ఈరోజు కిసాన్ గ్రామీణ మేళాలో రైతులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 20 ఎపిఓల అధ్యక్షులు ఉత్తర తెలంగాణకు సంబంధించిన పలువురు రైతు నాయకులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.



# సుల్తాన్‌పూర్ ప్రజాప్రతినిధులకు దాసరి మనోహర్‌రెడ్డి సన్మానం

## గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి అవసరం - మాజీ ఎమ్మెల్యే



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 26:** పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, ఉప సర్పంచ్ తానిపర్తి రమేష్ రావు, వార్డు సభ్యుడు కవ్వంపల్లి గోపాల్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించిన ఆయన, ప్రజాసేవలో మరింత బలంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామ అభివ ృద్ధి కోసం సమిష్టిగా క ృషి చేస్తూ ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. గ్రామ అభివ ృద్ధి విషయంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కన్నాల అభివృద్ధికి రూ. 4.30 కోట్ల నిధులు మంత్రి శ్రీధర్ బాబు

## చిత్రపటానికి పాలాభిషేకంతోకృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్



**మంథని డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** మంథని మండలంలోని కన్నాల గ్రామ అభివ ృద్ధి కోసం రెండు రోడ్ల మంజూరు కోసం రూ. 4 కోట్ల 30 లక్షల నిధులు మంజూరు చేసిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం చేశారు. కన్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి నాగారం బస్టాండు వరకు రహదారి విస్తరణ పనులకు రూ. 2. 50 కోట్ల నిధుల తో పాటు కన్నాల నుండి మల్లేపల్లి వరకు నూతన రహదారి నిర్మాణానికి రూ. 1.80 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్ ఆధ్వర్యంలో పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ కన్నాల గ్రామానికి రెండు కీలకమైన రోడ్లు మంజూరు చేసిన శ్రీధర్ బాబుకు జీవితాంతం రుణపడి ఉంటాను అని ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన హామీ మేరకు కన్నాల గ్రామానికి ప్రత్యేక శ్రద్ధతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు పోయిల రాజయ్య, మాజీ సర్పంచ్ బెల్లంకొండ పుల్లారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు వంగల కీర్తన, పరుశవేన అనిల్, తోట శ్రావణ్, రామగిరి సంపత్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాపిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముసుగుల రమేష్ రెడ్డి, కావటి సందీప్, ఉడుత పర్వతాలు యాదవ్, చిదురాల సురేందర్ రెడ్డి, బెల్లంకొండ ప్రభాకర్ రెడ్డి, బెల్లంకొండ భూమారెడ్డి, ముసుగుల జగ్గారెడ్డి, కావట్ సతీష్, జంగిలి శ్రీనివాస్, పోయిల కిట్టు, అయిలి శ్రీనివాస్ లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అఖిలపక్షం ధర్నా

## ప్రభుత్వమే భేషరతుగా భవనం నిర్మించి ఇవ్వాలి




**గోదావరిఖని , డిసెంబర్ 26(ప్రజా జ్యోతి):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కూల్చివేతలు,విధ్వంసాన్ని నిరసిస్తూ సేవ్ రామగుండం నినాదంతో అఖిల పక్షం ఆందోళనకు దిగింది. శుక్రవారం అఖిల పక్షం నాయకులు రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ప్లకార్డులు ప్రదర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం,ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అక్రమ కూల్చివేతను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని,న్యాయం కోసం 6రోజులుగా ప్రధాన చౌరస్తాలో కూల్చిన భవనం ఎదుట సత్యాగ్రహ దీక్ష చేస్తున్న బాధితుల ఏడుపు తప్పక తగులుద్దని హెచ్చరించారు. ప్రభుత్వమే భేషరతుగా భవనం నిర్మించి ఇవ్వాలని,ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సేవ్ రామగుండం జేఏసీ కోఆర్డినేటర్స్ పర్లపల్లి రవి,కొండపర్తి సంజీవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్,రాష్ట్ర నాయకులు కౌశిక హరి,ఎన్.మారుతి,మూల విజయా రెడ్డి,గోపు ఐలయ్య యాదవ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హనుమంత్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్,రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి,నాయకులు జక్కుల నరహరి,పిడుగు క ృష్ణ,జనసేన నాయకులు ఆశ్రిత్ గౌడ్,రవీందర్,రంజిత్ హెచ్ఎంఎస్ నాయకులు తోట వేణు,ఐఎఫ్టియు నాయకులు ఐ.క ృష్ణరాజేశం బీఎస్పీ నాయకులు ఎరుకల రాజనర్సయ్య,న్యూ ఇండియా పార్టీ నాయకులు జెవి రాజు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావుకు ఘన సన్మానం



**రామగిరి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** అర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న నరేంద్ర సుధాకర్ రావు పదవీ విరమణ కానున్న నేపథ్యంలో ఓసీపీ-2 మ్యాన్‌వే క్లర్క్స్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్‌తో కలిసి జీఎం దంపతులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, నరేంద్ర సుధాకర్ రావు అర్జీ-3 ఏరియా అభివ ృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి అంకితభావంతో సేవలందిస్తున్నారని ప్రశంసించారు. ఆయన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా ఆయన్ను ఆరోగ్యంతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి రామారావు, సారం చంద్రశేఖర్, పుట్ట రాజయ్య, ఆది శ్రీనివాస్, మేకల మారుతి యాదవ్, కావేటి బాలరాజు, తుమ్మల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సర్పంచులు



**గంగాధర డిసెంబర్ 26:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం రంగారావు పల్లి సర్పంచ్ దాసరి శంకరయ్య, మరియు ఉప్పర మల్యాల సర్పంచ్ ముద్దం నగేష్ ప్రారంభించరు. ఈ క్రికెట్ టోర్నమెంట్ గ్రామానికి చెందిన సారాబుడ్ల వెంకట రెడ్డి స్మార కార్థం నిర్వహిస్తుండగా 2 గ్రామాలకు చెందిన సర్పంచ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్ర్యమంలో రంగారావుపల్లి ఉప సర్పంచ్ ద్యవ బహదూర్ రెడ్డి, ఉప్పర మల్యాల ఉప సర్పంచ్ పెద్ది మమత - మహేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# నగదు పారితోషికం అందించిన భాజపా పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం శాంతినగర్ కు చెందిన నిరుపేద నేత కార్మికుడు మెరుగు రమేష్ దంపతుల కూతురు దనుశ్రీ అనే విద్యార్థిని ఐ ఐ టి జాతీయస్థాయిలో ఓబీసీ 4004 ర్యాంకు రావడంతో సిరిసిల్ల పట్టణ బిజెపి అధ్యక్షులు సుమాల శ్రీకాంత్ సన్మానం చేసి నగదు పారిఅందజేశారు ధనుశ్రీ తంగళ్ళపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్ లో పదవ తరగతి పూర్తి చేసింది.



## ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా మహేష్

**గంగాధర డిసెంబర్ 26:(ప్రజా జ్యోతి):**గంగాధర మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కురిక్యాల ఉపసర్పంచ్ గుండారపు మహేశ్ ను వివిధ గ్రామాల ఉప సర్పంచులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుండారపు మహేష్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచుల పాత్ర కీలకం అన్నారు. ఉపాధ్యక్షులుగా మధురా నగర్ ఉప సర్పంచ్ తూము రాజుకుమర్, గోపాల్రావుపల్లి ఉప సర్పంచ్ రాసురి సంజీవ్ ను ఎన్నుకున్నారు.



## మల్కాపేటలో ట్రాక్టర్ పైనుండి పడి వ్యక్తి మృతి

**కోనరావుపేట: డిసెంబర్.26(ప్రజా జ్యోతి):**

కొనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ట్రాక్టర్ పైనుండి పడి తీవ్రంగా గాయపడిన కర్రోళ్ల నర్సయ్య (65) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. గత నెల 28 న మల్కపేట గ్రామానికి చెందిన జంగిటి దేవయ్య తన ట్రాక్టర్పై గడ్డి కుప్పలను తరలించేందుకు నర్సయ్యను తీసుకెళ్లాడు. గడ్డి లోడ్ చేస్తున్న సమయంలో దేవయ్య సూచన మేరకు నర్సయ్య గడ్డి కుప్పపైకి ఎక్కాడు. ?అదే సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ సాగర్ల శ్రీనివాస్ నిర్లక్ష్యంగా వాహనాన్ని ముందుకు కదపడంతో నర్సయ్య పైనుండి కిందపడి స్పృహ కోల్పోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో పాటు ఆసుపత్రి ఖర్చులు భరించలేని స్థితిలో శుక్రవారం ఉదయం హైదరాబాద్లోని ఆసుపత్రి నుండి ఇంటికి తీసుకువచ్చారు. ఇంటికి చేరుకున్న కొద్దిసేపటికే ఉదయం 8 గంటల ప్రాంతంలో నర్సయ్య ప్రాణాలు విడిచాడు. ?తన తండ్రి మరణానికి ట్రాక్టర్ యజమాని దేవయ్య, డ్రైవర్ శ్రీనివాస్ ల నిర్లక్ష్యమే నని మృతుడి కుమారుడు కర్రోళ్ల స్వామి పోలీసులకు ఫిర్యాదు చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ లో చేరిన సర్పంచ్



**బుగ్గారం డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):**

బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఇండిపెండెంట్ సర్పంచ్ పంచిత ధర్మరాజు, గ్రామస్తులు, యువతతో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీకండువా కప్పి వారిని సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల నమ్మకంతో గెలిచిన సర్పంచ్ ధర్మరాజు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.సిరికొండ గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ ధర్మరాజు మాట్లాడుతూ,ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి ముందుకు సాగుతానని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుఃఖంలోనూ మానవత్వం చాటిన కుటుంబం

### నేత్రదానంతో ఇద్దరికి చూపు-మల్లమ్మ కుటుంబానికి అభినందనలు

**ఎన్టిపిసి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 26:**

పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన దాసరి మల్లమ్మ (62) అనారోగ్యంతో కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. కుటుంబానికి ఆధారమైన ఆమె మృతితో విషాదంలో మునిగిన కుటుంబ సభ్యులు, మానవత్వాన్ని చాటుతూ ఆమె నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును అందించారు.తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ సూచన మేరకు కత్తెరమల్ల రమేష్, గోసిక శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో మల్లమ్మ భర్త రాంచందర్, కుమారుడు-కోడలు పద్మారావు-కావ్య, కూతుళ్లు-అల్లుళ్లు సువర్ణ-గోపాల్, మాధవి-రాజు, సుష్మా-కుమార్ కార్నియాలను దానం చేయడానికి అంగీకరించారు.సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలను సేకరించి హైదరాబాద్లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్కు తరలించారు.దుఃఖ సమయంలోనూ ఉదాత్త మనసుతో నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు, తెలంగాణ మహిళా మిత్ర నాయకులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు అభినందించారు.




# కర్ణాటకలోని రబ్బరు తోటల్నిసందర్శించిన విద్యార్థులు

**భీమారం డిసెంబర్ 26(ప్రజా జ్యోతి):**

మండలంలోని జడ్పిహెచ్ఎస్ వెంకటరావుపేట పదవ తరగతి విద్యార్థులు కర్ణాటకలోని కుకి లో గల రబ్బర్ తోటలు, రబ్బరు తయారీ గురించి క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్శనలో రబ్బరును చెట్ల నుండి రబ్బరు ఎలా తీస్తారు అనే విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ క్షేత్ర సందర్శనలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రత్నాకర్, రాజ మల్లయ్య, కనకయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# హిమ్మత్నగర్లో దశదిన కర్మకు హాజరైన గెల్లు శ్రీనివాస్ యాదవ్



**వీణవంక, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి)**

హిమ్మత్నగర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు మోర్తల రఘువరన్ అమ్మమ్మ బొరగాయ మధునమ్మ ఇటీవల పరమపదించగా, శుక్రవారం నిర్వహించిన వారి దశదిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మధునమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మధునమ్మకు నివాళులు అర్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట,డిసెంబర్ 26 ( ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మండలం శాయంపేట మాజీ సర్పంచ్ ఆకినపల్లి సుజాత - భద్రయ్య దంపతుల ఏకైక కుమారుడు హేమంత్ - మౌనికల నిశ్చితార్థం ఇల్లందకుంట మండలం మాల్యాల లో కార్యక్రమానికి హాజరై జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు - స్వప్న దంపతులు నూతన వధూవరులైన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించి దేవుని ఆశీస్సులు ఎల్లవేళల వారి కుటుంబానికి ఉండాలని కోరారు.

## ఏడుగుర పై కేసులు నమోదు




**వేములవాడ డిసెంబర్, 26:ప్రజాజ్యోతి**

బీమేశ్వర ఆలయం లో దర్శనలపేరిట డబ్బులు వాసులు చేసిన ఏడుగురి పైన కేసులు నమోదు చేసినట్లు వేములవాడ ఏ ఎస్ పి రూత్విక్ సాయి వెల్లడించారు.వేములవాడ లో భక్తులు రద్దీ పెరగడంతో దళారులు దర్శనంల పేరిట దందా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దర్యాప్తు చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకొన్నట్లు మీడియా కు తెలిపారు భక్తులు ఎవరు ప్రైవేట్ వ్యక్తులును నమ్మవద్దుఅని ఆలయ కౌంటర్ లో మాత్రమే టిక్కెట్లు తీచుకోవాలన్నారు.